చదువు

10 ■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

బుధవారం మే 31, 2023

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

మైనార్టీ గురుకులాల్లో ఇంటర్మీడియట్

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గుంటూరులోని ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

కళాశాలలు: ఏపీఆర్ జూనియర్ కళాశాల (మైనారిటీ- బాలురు), గుంటూరు, ఏపీఆర్ జూనియర్ కళాశాల (మైనారిటీ- బాలురు), కర్నూలు, ఏపీఆర్ జూనియర్ కళాశాల (మైనారిటీ- బాలికలు), వాయల్పాడు.
సీట్లు: మొత్తం 345. ఎంపీసీ- 120, బైపీసీ- 120, సీఈసీ- 105.
అర్హత: 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతి లేదా తత్సమాన ఉత్తీర్ణత
ఎంపిక: మైనార్టీలకు పదో తరగతి మార్కులతో; ఎస్సీ, ఎస్టీలకు ప్రవేశ పరీక్ష మెరిట్‌తో.
మొదటి జాబితా దరఖాస్తులకు చివరి తేదీ: 07.06.2023.
వెబ్‌సైట్: https://aprs.apcfss.in/indexinter.jsp

ఐటీఐ కోర్సులు

తెలంగాణ ప్రభుత్వం, ఉపాధి- శిక్షణ కమిషనర్, హైదరాబాద్ రాష్ట్రంలోని ప్రభుత్వ/ ప్రైవేట్ ఐటీఐల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ట్రేడ్: కార్పెంటర్, సీవోపీఏ, డ్రాఫ్ట్స్‌మ్యాన్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఫౌండ్రీమ్యాన్, మెషినిస్ట్, ప్లంబర్, టర్నర్, వెల్డర్, వైర్‌మ్యాన్ తదితరాలు.
అర్హత: ట్రేడును బట్టి 8 లేదా 10వ తరగతి ఉత్తీర్ణత.
వయసు: 14 ఏళ్ల నిండాలి. గరిష్ఠ పరిమితి లేదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 10-06-2023.
వెబ్‌సైట్: http://iti.telangana.gov.in/

వాక్ ఇన్స్

ఈఎస్‌ఐసీ చెన్నైలో 41 సీనియర్ రెసిడెంట్లు

చెన్నై కేకే నగర్‌లోని ఈఎస్‌ఐసీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వాక్-ఇన్ ఇంటర్వ్యూతో కింది విభాగాల్లో సీనియర్ రెసిడెంట్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
సీనియర్ రెసిడెంట్: 41 పోస్టులు
విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, బయోకెమిస్ట్రీ, పాథాలజీ, సైకియాట్రీ, ఆర్థోపెడిక్స్, డెంటిస్ట్రీ.
అర్హత: ఎమ్మెస్సీ, ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ ఉత్తీర్ణత
వాక్-ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 14.06.2023.
వేదిక: ఈఎస్‌ఐసీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్, కేకే నగర్, చెన్నై.
వెబ్‌సైట్: https://www.esic.gov.in/recruitments

సెయిల్‌లో 73 నర్సు, ఫార్మసిస్ట్ పోస్టులు

సెయిల్- దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్, సెయిల్ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రొఫిషియన్సీ శిక్షణ నిమిత్తం నర్సు, ఫార్మసిస్ట్‌లకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
నర్సు: 69 ఖాళీలు **అర్హత:** జీఎన్ఎం/ బీఎస్సీ(నర్సింగ్)
ఫార్మసిస్ట్: 04 ఖాళీలు **అర్హత:** డీఫార్మసీ **శిక్షణ వ్యవధి:** 18 నెలలు.
స్టైపెండ్: నెలకు రూ.10000, ఇతర అలవెన్సులు.
గరిష్ఠ వయోపరిమితి: 30 సంవత్సరాలు.
వాక్-ఇన్-ఇంటర్వ్యూ తేదీలు: జూన్ 13, 14, 15, 20, 21.
వేదిక: సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్, డిపార్ట్‌మెంట్ (సీహెచ్ఆర్‌డీ), దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్, మెయిన్ గేట్ దగ్గర, దుర్గాపూర్.
వెబ్‌సైట్: https://sail.co.in

ఎన్నో దారులు.. ఎందుకోవాల్సింది మీరే!

కెరియర్ పరంగా తమ దారేదో నిర్ణయించుకునే అవకాశం పదో తరగతి తర్వాత దక్కుతుంది. ఉన్న మార్గాల్లో గమ్యాన్ని చేర్చేదాన్ని ఎంచుకోవడమే కీలకం. ఇందుకు స్వీయసామర్థ్యాలే కొలమానం. విద్యార్థులంతా ఎవరికి వారే ప్రత్యేకం. నైపుణ్యాలు, ఆసక్తులు గుర్తించి సరైన కోర్సు ఎంచుకుంటే మేటి భవిష్యత్తు దిశగా మొదటి అడుగు పడినట్లే!



నలుగురితో నారాయణ.. గుంపులో గోవింద.. అనేవి కోర్సు ఎంపికలో పనికిరావు. చిన్నప్పటి నుంచి పదో తరగతి పూర్తయిన వరకు ఎన్నో కెరియర్ లక్ష్యాలు మారుతూ ఉంటాయి. అయితే ఏదో ఒక కోర్సువైపు స్థిరమైన నిర్ణయం తీసుకునే సమయం ఇదే. అందరూ అందులో చేరుతున్నారనో.. ఎవరూ ఇటువైపు రావడం లేదనో.. స్నేహితులు చెప్పారనో.. అమ్మానాన్నల ఆశయమనో.. కోర్సు ఎంచుకోకూడదు. ఇవేవీ మీకు సరైనవి కావు. వీటిలో మీ ముద్ర లేకపోవడమే ఇందుకు కారణం. మీ దారి.. రహదారి కావాలంటే నిర్ణయం తీసుకోవాల్సింది మీరే.

ఎలాగంటే..

ఈ ప్రపంచంలో మీ గురించి మీ కంటే ఎక్కువగా మరెవరికీ తెలీదు. స్వీయ సమీక్షే కీలకం. ఇందుకోసం వీలైనంత ఎక్కువ సమయాన్ని కేటాయించండి. మీ సామర్థ్యం, ఆసక్తులను పరిగణనలోకి తీసుకోండి. మీ బలహీనతలేమిటో గుర్తించి, వాటి ప్రకారం అందుబాటులో ఉన్న కోర్సుల జాబితాలో కొన్నింటిని తొలగించండి. మిగిలినవాటిలో మీకు సరిపోయేది ఎంచుకోండి. ఈ క్రమంలో సమగ్రత కొరవడకుండా చూసుకోండి. ముందుగా అన్ని అవకాశాలనైనా అవగాహన పెంచుకోండి.

ఇవీ మార్గాలు

పది పూర్తిచేసుకున్నవారి ముందున్న మార్గాలు.. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు, ఉద్యోగాలు, ప్రత్యేక డిప్లొమాలు. ఇవన్నీ ప్రాధాన్యం ఉన్నవే. ఏవీ తక్కువ, ఎక్కువ కాదు. అయితే వీటిలో సరిపోయేవి ఏవో గుర్తించే బాధ్యత మీదే. ఏదో ఒక్కటి మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంది. అందువల్ల బాగా ఆలోచించి, విశ్లేషించుకుని నిర్ణయం తీసుకోవాలి.

ఇలా వద్దు..

ఎక్కువ మంది చేసే పొరపాటు.. మ్యాథ్స్ అంటే భయం కాబట్టి బైపీసీ, సైన్స్‌పై ఆసక్తి లేదు అందుకే సీఈసీ. దీంతో రాణించలేరు. ఎందుకంటే.. బైపీసీ తీసుకోవడానికి మ్యాథ్స్ రాకపోవడం కారణం కాకూడదు. సైన్స్ అంశాల్లో పట్టు లేదు కాబట్టి ఆర్ట్స్ కోర్సుల్లో చేరకూడదు. ఏ అంశాల్లో ప్రావీణ్యం ఉందో గుర్తించి, ఆ దిశగా అడుగులేయాలి. ఒక సబ్జెక్టులో ఆసక్తి, ప్రావీణ్యం లేదనే కారణంతో ఇంకో దాన్ని ఎంచుకోకూడదు. ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ అంతిమంగా వ్యక్తిగత ఆసక్తి, అభిరుచులకే పెద్ద పీట వేయాలి. అన్ని కోణాల్లోనూ ఆలోచించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి.

చదువులో సరిగా రాణించలేని ఎక్కువ మంది విద్యార్థులు చెప్పే ప్రధానాంశం.. ఫలానా వాళ్ల ఒత్తిడి కారణంగా ఆసక్తి లేకుండా ఈ కోర్సులో చేరి నష్టపోయానని అనడమే. అందువల్ల.. తెలిసినవాళ్లు చెప్పారనో, బంధువులు సూచించారనో, అమ్మానాన్నల ఆశయమనో, స్నేహితులతో కలిసి ఉండొచ్చనో, ఎక్కువ సంపాదనకు వీలుందనో, సులువుగా ఉత్తీర్ణత సాధించవచ్చనో, ఎక్కువ మంది చేరుతున్నారనో, అవకాశాలు ఎక్కువనో... ఇలాంటి కారణాలతో కోర్సు, గ్రూపులను ఎంచుకోవద్దు. ఎంచుకున్న కోర్సులో రాణించాల్సిన బాధ్యత మీదేనని మర్చిపోవద్దు.

తల్లిదండ్రులిలా...

తమ పిల్లల సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని తల్లిదండ్రులు వారికి సరిపోయే కోర్సులను సూచించవచ్చు. అలా కాకుండా తమ వ్యక్తిగత ఆశయాలను రుద్దితే భవిష్యత్తులో ఇద్దరికీ ఇబ్బందే. కొన్నిసార్లు తీవ్ర ఒత్తిడితో విపరీత మాలనూ ఎదుర్కోవాల్సి రావచ్చు. పిల్లలపై వ్యక్తిగత ఆశయాలను రుద్దడం, వాళ్ల ద్వారా కోరికలు తీర్చుకోవాలనుకోవడం తప్పు. ఆసక్తి లేకుండా.. మీ ఇష్ట ప్రకారమే చదవాల్సి వస్తే వాళ్లు రాణించలేరు. పెట్టుబడి పెడుతున్నాం కాబట్టి చదవడానికి ఏమైందని అనుకోవద్దు. ఇంజినీర్ కావాలనుకుని గుమాస్తాగా స్థిరపడిన తండ్రి.. తన ఆశయం నెరవేర్చుకోవడానికి లాయర్ కావాలనుకున్న కుమార్తెను బలవంతంగా ఎంపీసీలో చేర్పిస్తే.. చివరికి తనుకూడా తండ్రిలాగే అసంతృప్తితో ఏదో ఒక ఉద్యోగంలో చేరాల్సిరావచ్చు. తల్లిదండ్రులు విద్యార్థుల ఆశయాలకు రెక్కలు కావాలి. పిల్లల్లోని సహజ ప్రతిభను గుర్తించి, ఆ దిశగా ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో అద్భుతంగా రాణించడానికి అవకాశాలెక్కువ. వాళ్లకు విలువైన సూచనలు చేస్తూ, మార్గదర్శిగా నిలవాలి. దీంతో మీ మధ్య ఆత్మీయ అనుబంధమూ బలపడుతుంది.

స్థోమతతో పనిలేదు..

ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఆర్థిక సమస్యల కారణంగా పది తర్వాత చదువులకు వెనకడుగువేసేవాళ్లూ ఉంటారు. అయితే ఇలాంటి వారిని ఆదుకోవడానికి ఎన్నో వేదికలు ఉన్నాయిప్పుడు. ఇంటర్‌తోపాటు ఇంజినీరింగ్ విద్యను ఆరేళ్ల ఉచితంగా చదువుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ట్రిపుల్ఐటీలు అవకాశం కల్పిస్తున్నాయి. పదో తరగతిలో సాధించిన గ్రేడ్ పాయింట్లు లేదా పరీక్షలో చూపిన ప్రతిభతో వీటిలో ప్రవేశాలుంటాయి. అలాగే ఇంటర్మీడియట్ చదవడానికి ప్రభుత్వ ఎస్సీ/ఎస్టీ/బీసీ/జనరల్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలెన్నో ఉన్నాయి. పరీక్షతో వీటిలో చేర్చుకుంటున్నారు. ఈ సంస్థల్లో జేఈఈ, నీట్ శిక్షణనూ అందిస్తున్నారు. సాంకేతిక విద్యను అందించడానికి అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఉన్నాయి. అలాగే పలు ఐటీఐలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. ఒకేషనల్ కోర్సులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అందిస్తున్నారు.

అందువల్ల విద్యార్థి లక్ష్యం ఏదైనప్పటికీ ఆర్థిక నేపథ్యం అవరోధం కాకుండా చూడడానికి.. వేదికలు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించి రాణిస్తోన్న విద్యార్థుల సంఖ్యా ఎక్కువే. కార్పొరేట్ సంస్థల్లో చేరితేనే మేటి చదువులకు మార్గం లభిస్తుంది అనుకోవడం పొరపాటే. ఇంట్లో టీవీ ఉంటే.. ఐఐటీ ప్రొఫెసర్లు రూపొందించిన జేఈఈ, నీట్ వీడియో పాఠాలు వీక్షించి, పరీక్షలకు సిద్ధమైపోవచ్చు.

అందుకే ఎవరి భవిష్యత్తును వాళ్లే నిర్ణయించుకుని కెరియర్ నిర్మించుకోవాలి.

ఆసక్తులు, బలాలు, ఇష్టాలు, అభిరుచులు, నైపుణ్యాలు, ఆశయాలు సమగ్రంగా విశ్లేషించుకోవాలి. వ్యక్తిగత అభిరుచి లేకుండా ఎవరినైనా, దేన్నైనా అనుసరించడం వల్ల నష్టపోయేది మనమే. ఎంపీసీలో చేరిన ఆరు నెలల తర్వాత అయ్యో బైపీసీ తీసుకోవాల్సిందే అనుకుంటే.. ప్రయోజనం ఉండదు. నిర్ణయంలో తప్పు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉన్నప్పటికీ.. కోరుకున్న కోర్సులో చేరడానికి ఏడాది సమయం వృథా అవుతుంది. అందువల్ల చదువుల విషయంలో నైపుణ్యానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఎవరితోనూ పోల్చుకోవద్దు. ఇతరుల సలహాలపై పూర్తిగా ఆధారపడవద్దు. పరీక్షలు రాసి, పోటీ పడాల్సింది మీరేనని మరవొద్దు. అవసరమైన సమాచారాన్నే ఇతరుల నుంచి సేకరించండి. వాళ్ల అనుభవాలు, ఆలోచనలను మీ విశ్లేషణలో ఉపయోగించుకోండి. అంతిమ నిర్ణయం మాత్రం మీ ఇష్ట ప్రకారమే తీసుకోండి. ఆ బాధ్యత మీదేనని గుర్తించుకోండి.

'ఫలానా కోర్సులో చేరతాను. అందుకు బలమైన కారణాలు ఇవీ.' అనే స్పష్టత మీ వద్ద ఉంటే.. మీరు సరైన మార్గంలో ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లే లెక్క.

ఎటూ తేల్చుకోలేకపోతే.. పదో తరగతి సబ్జెక్టుల్లో ప్రతిభ ప్రకారం నిర్ణయం తీసుకోవచ్చు. నైపుణ్యం ఉన్న సబ్జెక్టుల్లో ఆసక్తి ఉంటే వాటినే ఉన్నత విద్యకోసం ఎంచుకోవచ్చు.

- మ్యాథ్స్‌పై గట్టి పట్టున్నవారు ఎంపీసీ లేదా ఎంఈసీని పరిగణనలోకి తీసుకోవచ్చు.
- సైన్స్, ఇంజినీరింగ్‌పై ఆసక్తి ఉంటే ఎంపీసీని ఖాయం చేసుకోవచ్చు.
- సీఏ, సీఎంఏ చేయాలనుకుంటే ఎంఈసీవైపు మొగ్గు చూపవచ్చు.
- బయాలజీని బాగా ఇష్టపడేవాళ్లంతా బైపీసీని ఎంచుకోవడమే మంచిది.
- సమకాలీనం, సామాజికాంశాలపై ఆసక్తి ఉంటే మరో ఆలోచన లేకుండా హెచ్ఈసీలో చేరిపోవచ్చు.
- వర్తక రంగం, వ్యాపార గణితంపై మనసున్నవారు.. మ్యాథ్స్‌పై పట్టుంటే ఎంఈసీ, లేకుంటే సీఈసీ తీసుకోవచ్చు.
- సాంకేతికతను ఇష్టపడేవారు, యంత్రాలతో పనిచేయాలనే తపన మెండుగా ఉన్నవాళ్లు పాలిటెక్నిక్ కోర్సులు దిశగా అడుగులేయవచ్చు.
- తక్కువ వ్యవధిలో స్థిరపడాలని ఆశించేవారు ఒకేషనల్ కోర్సులు లేదా ఐటీఐలో చేరడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు.
- పై చదువులపై పెద్దగా ఆసక్తి లేనివాళ్లు పది అర్హతతో ఉన్న ఉద్యోగాలకోసం ప్రయత్నిస్తూనే దూరవిద్యలో చేరి డిగ్రీలు వెలక్కొర్చవచ్చు. కాలేజీకి వెళ్లి చదవడం వీలు కానివారు స్టేట్ ఓపెన్ స్కూల్ లేదా ఇగ్నో నుంచి నచ్చిన కోర్సుల్లో నైపుణ్యాలు పెంచుకోవచ్చు.

ఏ నిర్ణయానికీ రాలేనివాళ్లు తమ గురించి బాగా తెలిసిన ఉపాధ్యాయులను సంప్రదించవచ్చు. విద్యార్థుల సామర్థ్యాలపై వీళ్లకు కొంత అవగాహన ఉంటుంది. ఆ విద్యార్థి ప్రత్యేకతలు, తెలివితేటలు ఆధారంగా సరైన మార్గనిర్దేశం చేయడం సాధ్యమవుతుంది. లేదా గుర్తింపు పొందిన కెరియర్ కౌన్సెలర్ల సహాయాన్నీ తీసుకోవచ్చు. కెరియర్ అసెస్‌మెంట్ పరీక్షలతో ఒక అంచనాకు రావచ్చు.

ఇంటర్‌లో ఉండే వివిధ గ్రూపులు, పాలిటెక్నిక్, ప్రత్యేక డిప్లొమాలు; ఒకేషనల్ విద్య, ఐటీఐ, ఉద్యోగాలు... ఈ కథనాలన్నీ వరుసగా మీ ముందు ఉంచుతాం. వాటిని పరిశీలిస్తే మీ దారెటో గుర్తించవచ్చు. విజయం దిశగా అడుగులు వేయొచ్చు!

అగ్నివీరులకు.. నౌకాదళం ఆహ్వానం..

ఇండియన్ నేవీ అగ్నివీర్ (ఎస్ఎస్ఆర్) ప్రకటన విడుదల చేసింది. ఇంటర్మీడియట్ విద్యార్హతతో 1365 పోస్టులకు పోటీ పడవచ్చు. అలాగే అగ్నివీర్ (ఎంఆర్) వంద పోస్టులకు మరో ప్రకటన వెలువడింది. పదో తరగతి ఉత్తీర్ణులు వీటికి అర్హులు. ఈ రెండు పోస్టులకూ మహిళలూ దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు దశల్లో నిర్వహించే పరీక్షలు, ఫిజికల్, మెడికల్ టెస్టులతో అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇలా అవకాశం వచ్చినవారు శిక్షణతో కలిపి నాలుగేళ్లు సేవలు అందించవచ్చు. అనంతరం వీరిలో 25 శాతం మందిని శాశ్వత ఉద్యోగంలోకి తీసుకుంటారు. మిగిలినవారు ఆర్థిక ప్రోత్సాహకాలతో వైదొలగాలి. ప్రకటనకు సంబంధించిన పూర్తి వివరాలు...

అగ్నివీర్ (ఎస్ఎస్ఆర్) పోస్టులకు.. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్/ప్లస్2లో మ్యాథ్స్, ఫిజిక్స్ తప్పనిసరి సబ్జెక్టులుగా కెమిస్ట్రీ/బయాలజీ/కంప్యూటర్స్‌లో ఏదైనా ఒక సబ్జెక్టు చదివినవారు ఈ పోస్టులకు అర్హులు. వీరు నవంబరు 1, 2002 - ఏప్రిల్ 30, 2006 మధ్య జన్మించి ఉండాలి. పురుషులకు 157, మహిళలకు 152 సెం.మీ. ఎత్తు తప్పనిసరి. అవివాహితులే అర్హులు. 1365 పోస్టుల్లో మహిళలకు 273 దక్కుతాయి.

ప్రయోజనాలివీ...

ఎస్ఎస్ఆర్, ఎంఆర్.. వీటిలో ఏ పోస్టుకు ఎంపికైనప్పటికీ నాలుగేళ్ల సేవలకు గానూ సేవానిధి ప్యాకేజీ అందిస్తారు. వార్షిక సెలవులు 30 ఉంటాయి. ఆరోగ్య సమస్యను బట్టి సిక్ లీవ్ కేటాయిస్తారు. నాలుగేళ్ల సర్వీస్‌లో ఉన్నప్పుడు రిస్క్ అండ్ హార్డ్‌షిప్, రేషన్, డ్రెస్, ట్రావెల్ అలవెన్సులు మాత్రం ఇస్తారు. నాలుగేళ్లపాటు రూ.48 లక్షలకు లైఫ్ ఇన్సూరెన్స్ కవర్ వర్తిస్తుంది. నాలుగేళ్ల సేవలకు గానూ అగ్నివీర్ స్కిల్ సర్టిఫికెట్ అందుతుంది.

ఇదీ ప్యాకేజీ..

మొదటి సంవత్సరం: రూ.30,000, రెండో ఏడాది రూ.33,000, మూడో సంవత్సరం రూ.36,500, నాలుగో ఏడాది రూ.40,000

సేవానిధి..

ప్రతి నెల అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. అంటే మొదటి ఏడాది ప్రతి నెల పొందే 30,000 నుంచి రూ.9000 మినహాయిస్తారు. అగ్నివీరుని చేతికి రూ.21,000 అందుతుంది. రెండో ఏడాది రూ.23,100 వేతనం అందుతుంది. రూ.9900 నిధిలో జమ అవుతుంది. మూడో ఏడాది రూ.25,500 చేతికి వస్తుంది. రూ.10,950 నిధికి వెళ్తుంది. ఇలా నాలుగో ఏడాదికి వచ్చే సరికి వీరునికి రూ.28,000, నిధికి రూ.12,000 వెళ్తాయి. మొత్తం నాలుగేళ్ల వ్యవధికి గానూ సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి పోగవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జమ చేస్తుంది. అంటే రూ.10.04 లక్షలన్నమాట. దీనికి వడ్డీని కలిపి అగ్నివీరునికి అందిస్తారు. సుమారు రూ.11.71 లక్షలు అందుతాయి. దీనిపై పన్ను ఉండదు. అగ్నివీర్ స్కిల్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/అంతర్ ప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా చూస్తారు.

మధ్యలో మానేస్తే...

అగ్నివీరులు నాలుగేళ్లలోపే కావాలంటే వైదొలగొచ్చు. అలాంటి సందర్భంలో అగ్నివీరుని వేతనం నుంచి జమ అయిన మొత్తాన్నే చేతికి అందిస్తారు. వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రోత్సాహం దక్కదు.

వర్తించనివి...

పింఛను, గ్రాట్యుటీ, కరవు భత్యం, మిలటరీ సర్వీస్ పే (ఎంఎస్‌పీ), ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) వర్తించవు. ఎక్స్ సర్వీస్‌మెన్‌గా పరిగణించరు.

శాశ్వత విధుల్లోకి...

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్న అగ్నివీరుల ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని నేవీలో సెయిలర్ హోదాతో శాశ్వత ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఇందుకోసం ఆ వ్యవధిలో ప్రతిభ, పనితీరును ప్రామాణికంగా తీసుకుంటారు. ఇలా ఎంపికైనవారు పదవీ విరమణ వయసు వరకు కొనసాగవచ్చు. ప్రోత్సాహకాలన్నీ వర్తిస్తాయి. వైదొలిగిన తర్వాత పింఛనూ అందుతుంది.

ఎస్ఎస్ఆర్ స్టేజ్-I పరీక్ష ఇలా..

ఆన్‌లైన్‌లో వంద మార్కులకు నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. చొప్పున వంద ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలన్నీ ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటాయి. మొత్తం నాలుగు సెక్షన్ల నుంచి వీటిని అడుగుతారు. అవి... ఇంగ్లిష్, సైన్స్, మ్యాథ్స్, జనరల్ అవేర్‌నెస్. ప్రశ్నలన్నీ ఇంటర్మీడియట్ స్థాయిలోనే ఉంటాయి. నమూనా ప్రశ్నపత్రాలు నేవీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి సెక్షన్‌లోనూ నిర్దిష్ట మార్కులు పొందడం తప్పనిసరి. తప్పుగా గుర్తించిన ప్రతి సమాధానానికీ పావు మార్కు చొప్పున తగ్గిస్తారు.

స్టేజ్-2..(ఎస్ఎస్ఆర్, ఎంఆర్)

స్టేజ్-1లో అర్హత సాధించినవారికి స్టేజ్-2 రాత పరీక్ష నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన సిలబస్ వివరాలు నేవీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు. ఈ పరీక్షకు హాజరుకావడానికి ఆధార్ కార్డు తప్పనిసరి. వీరికి ఫిజికల్, మెడికల్ టెస్టులూ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా.. 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు ఆరున్నర, మహిళలు 8 నిమిషాల్లో పూర్తిచేయాలి. పురుషులు 20, మహిళలు 15 గుంజీలు తీయగలగాలి. వీటితోపాటు పురుషులు 12 పుష్ అప్స్, మహిళలు 10 బెంట్ నీ సిట్ అప్స్ తీస్తే అర్హత సాధిస్తారు. వీటన్నింటిలోనూ విజయవంతమైనవారికి మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ దశనూ దాటితే స్టేజ్-2 పరీక్షలో చూపిన ప్రతిభ ప్రకారం రాష్ట్రాలవారీ అభ్యర్థులను ఎంపిక చేస్తారు. వీరికి ఐఎన్ఎస్, చిలక సరస్సులో నవంబరు నుంచి శిక్షణ మొదలవుతుంది.

ఆన్‌లైన్ దరఖాస్తులు: జూన్ 15 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: జీఎస్‌టీతో కలిపి రూ.649.
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in.

అగ్నివీర్ (ఎంఆర్)

ఈ విభాగంలో వంద ఖాళీల్లో మహిళలకు గరిష్ఠంగా 20 దక్కుతాయి. పదోతరగతి ఉత్తీర్ణులు ఈ పోస్టులకు పోటీ పడవచ్చు. నవంబరు 1, 2002 - ఏప్రిల్ 30, 2006 మధ్య జన్మించినవారు అర్హులు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టులతో నియామకాలు చేపడతారు.

పరీక్ష ఇలా

పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. యాభై ప్రశ్నలు 50 మార్కులకు ఉంటాయి. పరీక్ష వ్యవధి అరగంట. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. ఇందులో రెండు సెక్షన్ల నుంచి ప్రశ్నలు వస్తాయి. సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్, జనరల్ అవేర్‌నెస్ విభాగాల్లో వీటిని అడుగుతారు. పదో తరగతి స్థాయిలోనే ప్రశ్నలు వస్తాయి. సిలబస్, మాదిరి ప్రశ్నపత్రాలను ఇండియన్ నేవీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. తప్పు సమాధానానికి పావు మార్కు తగ్గిస్తారు. ఇందులో అర్హత సాధించినవారికి స్టేజ్-2 పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్ష సిలబస్ వివరాలు నేవీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.

వీరికి ఫిజికల్ స్టాండర్డ్ టెస్టులు, మెడికల్ పరీక్షలు, శిక్షణ, వేతనాలు, నిబంధనలు.. అన్నీ అగ్నివీర్ (ఎస్ఎస్ఆర్) మాదిరిగానే ఉంటాయి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

సేల్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: క్లిక్‌ఫార్ములా డిజిటల్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: జూన్ 8
అర్హతలు: సేల్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/78d137

టెలికాలింగ్
సంస్థ: ఎల్ఎంవీ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జూన్ 8
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/88f939

మెకానికల్ ఇంజినీరింగ్
సంస్థ: గరుడా3డీ
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: జూన్ 8
అర్హతలు: ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ నైపుణ్యం
internshala.com/i/ca88c4

పొలిటికల్ కంటెంట్ రైటింగ్
సంస్థ: ఎస్ఎంఈ మెట్రిక్స్
స్టైపెండ్: నెలకు రూ.7,000-20,000
దరఖాస్తు గడువు: జూన్ 8
అర్హతలు: పొలిటికల్ కంటెంట్ రైటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/ece36a

డేటా ఎంట్రీ
సంస్థ: నాస్‌కామ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జూన్ 8
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
internshala.com/i/7733eb

రిక్రూట్‌మెంట్
సంస్థ: మెడికో రిక్రూట్స్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: జూన్ 7
అర్హతలు: రిక్రూట్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/6717a6

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: ఎస్ఆర్ గౌని మీడియా
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: జూన్ 7
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/5689c5

ఆపరేషన్స్
సంస్థ: పోస్టాఆర్డర్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: జూన్ 7
అర్హతలు: బిజినెస్ రిసెర్చ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఆపరేషన్స్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/54c5a9

ఆడిటింగ్ అండ్ అకౌంటింగ్
సంస్థ: ట్రెండ్‌సెట్ ఫిన్‌సర్వ్
స్టైపెండ్: నెలకు రూ.5,000-7,000
దరఖాస్తు గడువు: జూన్ 7
అర్హతలు: ఎంఎస్-ఆఫీస్, ట్యాలీ నైపుణ్యాలు
internshala.com/i/8d79a9

మల్టీమీడియా డిజైన్
సంస్థ: ఎల్‌క్యూబ్ స్పోర్ట్స్ అండ్ ప్రాజెక్ట్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000-10,000
దరఖాస్తు గడువు: జూన్ 7
అర్హతలు: మైక్రోసాఫ్ట్ పవర్‌యాప్స్ నైపుణ్యం
internshala.com/i/2cddb2

విశాఖపట్న